## జీకే వీధి మండల వ్యవసాయ అధికారిగా
# డి.గిరిబాబు బాధ్యతల స్వీకరణ





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్ట్ 29:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల వ్యవసాయ అధికారిగా డి. గిరిబాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. విజయనగరం జిల్లాకు చెందిన గిరిబాబు, ఇక్కడి వ్యవసాయ అధికారిగా పని చేసిన టి. మధుసూదన్ రావు నుండి అధికార బాధ్యతలు తీసుకున్నారు. మధుసూదన్ రావు తాజాగా చింతపల్లి మండలానికి బదిలీ అయిన విషయం తెలిసిందే. బాధ్యతలు స్వీకరించిన అనంతరం డి. గిరిబాబు మండలంలోని గ్రామ వ్యవసాయ సహాయకులు (విఎఎ) మరియు గ్రామ ఉద్యానవన సహాయకులు (విహెచ్ఎ)లతో సమావేశమై, అధికార పనితీరుపై చర్చించారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సమిష్టిగా పనిచేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

## హానికరమైన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో కోటిలింగాల వినాయకుడిని ఏర్పాటు చేసిన లంబోదర ట్రస్ట్‌పై
# చిన్నారి సాహితి న్యాయపోరాటం

- జిల్లా కలెక్టర్, జివిఎంసి, పోలీస్ కమిషనర్, కాలుష్య నియంత్రణ మండలి, లంబోదర ట్రస్ట్‌కు లీగల్ నోటీసులు










**గాజువాక పెన్ పవర్, ఆగస్టు 29:** పారిశ్రామిక ప్రాంతం కు చెందిన చిన్నారి గోంప సాహితి పర్యావరణ పరిరక్షణ కోసం గాజువాక డిపో కొత్త నక్కవానిపాలెంలో కోటిలింగాల వినాయకుడు పేరుతో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ కోటిలింగాలను తయారుచేసి వినాయకుడిగా అమర్చి దర్శనం, పార్కింగ్, చెప్పులు స్టాండ్, ఎగ్జిబిషన్, పేరుతో డబ్బును వసూలు చేస్తున్నారు. దీనికోసం లొంబోదర ట్రస్ట్ నిర్వాహకుడును ఎన్నిసార్లు పర్యావరణం కోసం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వాడొద్దని ఈ చిన్నారి సాహితి ప్రాధేయపడిన స్పందించలేదు.

దీనితో ఈ చిన్నారి తన తండ్రి సహకారంతో న్యాయపోరాటాన్ని ప్రారంభించింది. అనుమతులు ఇచ్చిన సంబంధిత శాఖలకు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు, కోట్లింగాలు వాడటం వల్ల తీవ్రమైన పర్యావరణ కాలుష్యం కలుగుతోందని ఆక్షేపించారు. లంబోదర ట్రస్ట్ అనధికారంగా దర్శనం, పార్కింగ్, ఎగ్జిబిషన్, చప్పుళ్ళ స్టాండ్ పేర్లతో భక్తుల నుండి భారీ మొత్తాలు వసూలు చేస్తోందని పేర్కొన్నారు

ఇలాంటి కార్యక్రమాలకు సంబంధిత శాఖలు ఎలా అనుమతులు ఇచ్చాయి? ఏ పత్రాలు తీసుకున్నారు? అనే అంశాలపై ఆర్ టి ఐ దరఖాస్తులు కూడా వేశారు.

దీనితోపాటు పిఓపి వ్యర్థాలను తొలగించి శాస్త్రీయంగా నిర్వర్తించాలి.
అనధికారిక డబ్బు వసూళ్లను తక్షణం ఆపాలి.
పర్యావరణ నష్టానికి పరిహారంగా లంబోదర ట్రస్ట్ 1 కోటి చెట్లు నాటే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.
15 రోజుల్లో చర్యలు తీసుకోకపోతే, ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ పిల్ వేయనున్నట్లు ప్రముఖ న్యాయవాది కాంద్రేగుల లీలా హరిప్రసాద్ నోటీసులో హెచ్చరించారు.

# 87 వార్డులో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణి.

**గాజువాక పెన్ పవర్, ఆగస్టు 29:** పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం ఆధ్వర్యంలో ప్రారంభించారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ జగన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేయడమే కాకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని స్మార్ట్ రేషన్ కార్డులను జారి చేయడం జరిగిందని. ఏటీఎం కార్డు సైజులో క్యూఆర్ కోడ్‌తో ఉండే ఈ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ఆగస్ట్ 25వ తేదీ నుంచి మొదలైంది. ఈ కార్డుతో రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ సరుకులు సులభంగా పొందవచ్చు. రేషన్ షాపుల్లో రద్దీ తగ్గి, సరుకుల పంపిణీ వేగంగా, సజావుగా జరుగుతుంది. ఈ కార్డుల వల్ల సరఫరా వ్యవస్థ వేగవంతం కావడమే కాకుండా, మోసాలకు అడ్డుకట్ట పడుతుంది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు విజయరామరాజు, బిజెపి జిల్లా కార్యదర్శి లక్కరాజు సోమరాజు, మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ సీనియర్ నాయకులు ఆనంద్ కుమార్,బొడ్డా సన్యాసి, దాల్లయ్య, జాన్ రమేష్, తుట్టా పైడిరాజు,బొడ్డేటి దేముళ్ళు,ఆదినారాయణ, సుందర్ సునీల్, సచివాలయం సిబ్బంది, రేషన్ డిపో డీలర్స్, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి బాక్సింగ్ లో గోల్డ్ మెడల్



- అండర్-14 లొ నేషనల్స్ కీ సెలెక్ట్...
- యు. చీడిపాలెం సర్పంచ్ తనయుడు



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 29:** ఈనెల 28వ రాష్ట్ర స్థాయి ఈ ఎంఆర్ఎఫ్ స్కూల్స్ విద్యార్థిని విద్యార్థులకు అల్లూరి జిల్లా వై రామవరం ఈ ఎంఆర్ఎఫ్ నందు బాక్సింగ్ పోటీలు నిర్వహించగా దాదాపు గా రాష్ట్రంలో అన్ని ఈ ఎం ఆర్ ఎస్ విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. ఇందులో భాగంగా అదే పాఠశాల నుండి 30 మందికి పైగా నేషనల్స్ కీ సెలెక్ట్ అవగా,
కొయ్యూరు మండల మారుమూల పంచాయతీ సర్పంచ్ దడాల రమేష్ కుమారుడు అభిలాష్ కూడా ఈ కాంపిటేషన్ పాల్గొని, అండర్-14 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ బాక్సింగ్ సెలెక్ట్ అయ్యాడు,
గత రెండు సంవత్సరాల క్రితం సర్పంచ్ కూతురు కీర్తిప్రసన్న బాక్సింగ్ కాంపిటేషన్ పాల్గొని,
రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్, నేషనల్ స్థాయిలో సిల్వర్ మెడల్ సాధించింది, ఇదే తరహాలో తన కుమారుడు కూడా బాక్సింగ్ కీ సెలెక్ట్ అయ్యాడు,
ఈ విషయంపై తండ్రి సర్పంచ్ దడాల రమేష్ , తల్లి శిరీష మాట్లాడుతూ...గతంలో తన కూతురు, ప్రస్తుతం తన కుమారుడు బాక్సింగ్ కాంపిటేషన్స్ లో పాటిస్పే చేసి మెడల్స్ సాధించి, నేషనల్స్ కీ అర్హత సాధించడం చాలా గర్వంగా, ఆనందంగా ఉందని తమ సంతోషాన్ని పంచుకున్నారు.
ఇలా తీర్చిదిద్దిన కోచ్ నాయక్ కి, పీడీ కి అలాగే స్కూల్ యాజమాన్యానికి వీరు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా యు ఛీడిపాలెం పంచాయితీ ప్రజలుఅభిలాష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు..





**పెన్ పవర్ హుకుంపేట ఆగస్టు 29** హుకుంపేట ప్రాంతీయ ఆరోగ్య కేంద్రం. సిబ్బంది జాతీయ నేత దానం పక్షోత్సవాల ర్యాలీ నిర్వహించారు .అలాగే 40వ జాతీయ నేత్రదానా పక్షోత్సవాలు ఆగస్టు 25వ తేదీ నుండి సెప్టెంబర్ 8 వ తారీకు వరకు జరగనున్నాయని ఈ సందర్భంగా అన్నారు. ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సౌజన్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో హుకుంపేట ఒకేషనల్ కళాశాల మరియు జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. నేత దానం పై అవగాహన కలిగించారు ప్రతి ఒక్కరూ మరణానంతరం నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని తద్వారా దేశంలో కోర్నియ అందత్వాన్ని నిర్మూలించాలని నేత్ర దానం సత్ సాంప్రదాయం. కావాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియ. లక్ష్మీ భార్గవి హెల్త్ అసిస్టెంట్లు మురళి.మమ్ముట్టి టీబి సూపర్వైజర్ సదానందం హెల్త్ సూపర్వైజర్ సాంబశివరావు ఎమ్ ఎల్ హెచ్ పి లు. ఏ ఎన్ .ఎం లు హెచ్.వీలు. విద్యార్థులు మరియు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## ఇందిరకోలనిలో డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

గ్రామ మహిళలు సావిత్రీ, గంగాభవాని, శాంతి, నూకలమ్మ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 29.** ముంచంగిపుట్టు మండల కేంద్రానికి ఆనుకొని ఉన్న ఇందిర కోలానిలో డ్రైనేజీ, సిసి రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామ మహిళలు టి సావిత్రి, సిహెచ్ గంగభవాని, వంపురి శాంతి, ఆర్ నూకాలమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంధర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ.. ఇందిరకోలని ఏర్పడి కొన్ని ఏళ్లు గడుస్తున్నప్పటికీ డ్రైనేజీ వ్యవస్థ సీసీ రోడ్డు సౌకర్యం కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సీసీ రోడ్డు, డ్రైనేజీలేక వర్షాకాలంలో ఇంటి నుండి బయటికి రాలేని పరిస్థితి నెలకొందని, పలుదఫాలుగా ప్రభుత్వ అధికారుల దృష్టికి సమస్యలపై వినతి పత్రాలు అందజేసినప్పటికీ కనీస స్పందన లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర కూటమి ప్రభుత్వం స్పందించి సుమారు 100 మీటర్ల సిసి రోడ్డు డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలని ఆదినారాయణ మూర్తి, గిద్యోన్ తదితరులు కోరారు.

# నల్లగొండ, వైఎన్ పాకలు లో వైద్య శిబిరాలు

నాబార్డ్, రామ్ కి ఫౌండేషన్ ఆధ్వర్యంలో




**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 29 :** మండలంలోని నల్లగొండ వైఎన్ గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహించారు. శుక్రవారం నాబార్డ్ రామ్ కి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి 340 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ... వాతావరణంలో మార్పులు దృశ్య ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కాచి చల్లార్చిన మంచినీరు త్రాగాలని, వేడి పదార్థాలు తీసుకోవాలని, అలాగే పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు, గర్భిణీలకు పలు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు అనంతరం పోషక విలువలు ఉన్న మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాంకీ ఫౌండేషన్ నాబార్డ్ సిబ్బంది వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి కొడుకులు మధ్య తగాదా తండ్రి మృతి...

చెక్కపీటతో తండ్రిని కొట్టి చంపిన తనయుడు



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 29 :** తండ్రి కొడుకుల మధ్య తగాద చిలికి చిలికి ప్రాణాలపైకి వచ్చింది. మంప ఎస్ఐ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మఠం భీమవరం పంచాయతీ బొడ్డు మామిడి లంక గ్రామానికి చెందిన కేచ్చేల లోవరాజు రెడ్డి తండ్రి బొడ్డయ్య తరచూ తన భార్యతో గొడవ పడుతుండడంతో మనస్థాపన చెందిన కుమారుడు లోవరాజు తండ్రి బొడ్డయ్యతో తరచుగా వివదానికి దిగేవాడు. మృతుడు భార్య భర్తలు ఇద్దరూ కురా విషయంలో గొడవపడ్డారు.దీనితో ఇసుక చెందిన లోవరాజు రెడ్డి తండ్రిని చంపాలని నిర్ణయించుకొన్నాడు. పక్కనే ఉన్న చెక్క పీటతో బలంగా తలపై కొట్టడంతో బొడ్డయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ముద్దాయి పరార్ లో ఉండగా, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు మంప ఎస్సై శంకర్రావు తెలిపారు.

# ఉచిత మెడికల్ క్యాంపుకి స్పందన భేష్





ఉచితంగా స్క్రీనింగ్ టెస్టులు.

**దుంబ్రిగుడ, పెన్ పవర్ ఆగష్టు 29:**మండలంలోని అరకు సంత బయలులో గల ఆక్సిజన్ హాస్పిటల్లో శుక్రవారం అపోలో హాస్పిటల్, ఆక్సిజన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న గిరిజనులు అధిక సంఖ్యలో తరలివచ్చి వైద్య సేవలు పొందడానికి బారులు తీరారు. ఈ క్యాంపులో విశాఖపట్నం అపోలో క్యాన్సర్ హాస్పిటల్ నుంచి గైనికాలజిస్ట్ హిమటాలజిస్ట్ , ఆంకాలజిస్ట్ వైద్య నిపుణులు పాల్గొని ఏజెన్సీలో ప్రధానంగా ప్రస్తుతం వ్యాప్తి చెందుతున్న రక్తహీనత, సికిల్ సెల్ ఎనీమియా, తల సేమియా వ్యాధులతోపాటు మహిళలకు సంబంధించిన గర్భసయ వ్యాధులపై స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు. దీంతోపాటు పలు రకాల వ్యాధులపై కూడా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ క్యాంపులో 250 మంది హాజరు కావడంతో వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆక్సిజన్ హాస్పిటల్ డాక్టర్ ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో రక్తహీనత ఉండటంవల్ల సికిల్ సెల్ ఎనీ మియా, తల సేమియా వంటివ్యాధులు వస్తున్నాయన్నారు. మహిళలకు నెలవారీగా జరిగే రుతుస్రావంలో తేడాల వల్ల అధికంగా రక్తస్రావం అవడం వల్ల గర్భసయ్య కేన్సర్ వ్యాధులు వస్తున్నాయని చెప్పారు. దీంతో ఈ వ్యాధులపై గిరిజనులకు అవగాహనపరిచి ప్రత్యేక స్క్రీనింగ్ టెస్టులను నిర్వహించి వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం అపోలో క్యాన్సర్ హాస్పిటల్ నుంచి ప్రత్యేక గైనిక్ ఎండి సౌమ్య, ఆంకాలజిస్ట్ ఎండి అబ్దుల్ రషీద్,హిమటాలజిస్ట్ ఎండి బ్రహ్మాజీ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ గోపి, అపోలో, ఆక్సిజన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాతృభాష దినోత్సవం.

**మాతృభాషా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన బి బి కే ఉపాధ్యాయ బృందం.**



**పెన్ పవర్ హుకుంపేట ఆగస్టు 29** మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని.

హుకుంపేట బి బి కే పాఠశాలలో ఘనంగా మాతృభాషా దినోత్సవం నిర్వహించారు అనంతరం పద్యాలు పోటీలను ఏర్పాటు చేసి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందించారు అనంతరం అక్షరమాలగా విద్యార్థిని విద్యార్థులను కూర్చోబెట్టి మాతృభాష తీయదనాన్ని మరియు ఘనతను వివరించారు తదుపరి తెలుగు ఉపాధ్యాయురాలు పార్వతమ్మకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు. కే అప్పలకొండ మరియు టీచర్లు సంధ్యారాణి కుమారి మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు



## విద్యుత్ భారాలకు వ్యతిరేకంగాఅమరవీరుల సాక్షిగా ప్రతిజ్ఞ

**విద్యుత్ భారాలపై మరో ఉద్యమం తప్పదు**



**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 29:**2000 ఆగష్టు 28 న విద్యుత్ ఛార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా షహీద్ చౌక్ (బషీర్బాగ్) వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరుల 25వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ పాడేరులో ప్రతిజ్ఞ చేసిన సిపిఎం నాయకులు ..

**విద్యుత్ ఉద్యమ అమర వీరులారా!**

ఉమ్మడి రాష్ట్రంలో ప్రపంచబ్యాంకు ఆదేశిత పభుత్వ విధానాల వ్యతిరేక పోరాటంలో ప్రజల కోసం తృణప్రాయంగా ప్రాణాలర్పించిన మీకు మా విప్లవ జోహార్లు.

మీ త్యాగాలను వృధా కానివ్వబోమని

మీరు చూపిన సమరశీల బాటలో రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్న మోదీ – ఆదానీ అనుకూల విద్యుత్ సంస్కరణలు,

పెంచిన విద్యుత్ చార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్లు, తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని కామ్రేడ్ రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి ప్రతిజ్ఞ చేసారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనరస మాట్లాడుతూ

ఉమ్మడి రాష్ట్రంలో 2000 సం?లో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ముగ్గురు అమరుల్కె 25సం?లు కావస్తున్నది. ఆ ఉద్యమం ఫలితంగా దాదాపు 2 దశాబ్దాల పాటు విద్యుత్ చార్జీల పెంపుకు ఏ ప్రభుత్వం సాహసించలేదు. కానీ గత వైసిపి ప్రభుత్వం సంస్కరణల పేరుతో ప్రజలపై వేసిన వేలాది కోట్ల భారాలను రద్దు చేస్తామని ప్రకటించిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అదే విధానాలను కొనసాగిస్తున్నది. గత ప్రభుత్వం ప్రారంభించిన అదాని కంపెనీ స్మార్ట్ మీటర్లను ప్రజలపై బలవంతంగా రుద్దుతున్నది. ఫలితంగా ప్రత్యేకించి పేద, మధ్యతరగతి ప్రజలు, చిన్న మధ్యతరహా పరిశ్రమలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయి. విద్యుత్ స్మార్ట్ మీటర్లు , విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే అమరుల స్ఫూర్తితో విద్యుత్ భారాలపై మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు .

## అమిత్ బర్దర్, %xృూ%, సూపరింటెండెంట్ అఫ్ పోలీస్, అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్తవీధి మండలం లో గల గ్రామ పెద్దలతో సమావేశం

**గంజాయి సాగు, వ్యాపారంపై స్పష్టత: ఆరోగ్యంపై దుష్ప్రభావాలు వివరించడం జరిగినది**



**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 29:**అల్లూరి సీతారామరాజు జిల్లాలో గంజాయి అక్రమ సాగు, రవాణా మరియు వ్యాపారాన్ని నియంత్రించే లక్ష్యంతో, శ్రీ అమిత్ బర్దర్, %ఖృూ%, సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ యొక్క నేతృత్వంలో నేడు జిల్లా పోలీసు కార్యాలయం, పాడేరులో "%+.ఖ.ఎవవసప్త్రఱ% మండలం లో గల గ్రామ పెద్దలతో" సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో గూడెం కొతవీధి మండలం యొక్క గ్రామ పెద్దలు, వైద్యాధికారి (%ణతీబస్త్ర ణవ-ూ౬ూ౯ఎఱఅవ్‌ఱశీఅ, =వప్తుఎఱశ్రీఙ్ఖ్ఱశీఅ%) పాల్గొన్నారు.

సమావేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గంజాయి పెంపకం మరియు దాని అక్రమ రవాణా సమస్యలపై విస్తృతంగా చర్చించారు. %ఖృూ% వారితో సరళంగా మాట్లాడుతూ, గంజాయి సాగు చేయడం, దానిని రవాణా చేయడం లేదా విక్రయించడం చట్టరీత్యా తీవ్రమైన నేరం అని స్పష్టం చేశారు. ఈ అక్రమ వ్యవసాయం వలన కలిగే సామాజిక, ఆర్థిక నష్టాలను వివరించారు. యువతరం ఈ మాదకద్రవ్యం వలన పతనమవుతుందని, ఇది కుటుంబ వ్యవస్థలను ధ్వంసం చేస్తుందని అవగాహన కల్పించారు. ఈ రకమైన నేరాలకు పోలీసులు కఠినమైన చర్యలు తీసుకుంటారని మరియు ఇలాంటి కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్న వారిని కఠినంగా నిర్భందించబడుతారని హెచ్చరించారు.

ఈ సందర్భంగా, వైద్యాధికారి కూడా హాజరై గంజాయి సేవించడం వలన కలిగే హానికరమైన ఆరోగ్య ప్రభావాలను వివరించారు. మానసిక అస్తవ్యస్తత, జ్ఞాపకశక్తి క్షీణత, శ్వాసకోశ సమస్యలు, హృదయ సంబంధిత రుగ్మతలు, చిత్తవైకల్యం మరియు ఇతర గంభీరమైన దీర్ఘకాలిక వ్యాధులకు ఇది దారి తీస్తుందని

వారు వివరించారు. యువకులు మరియు కౌమారదశలో ఉన్నవారిపై ఇది ఎక్కువ ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని డాక్టర్ గుర్తు చేశారు.

ఈ సందర్భంగా %ఖృూ% మాట్లాడుతూ, గంజాయి సాగుకు బదులుగా ప్రభుత్వం అనుమతించిన ప్రత్యామ్నాయ పంటలు (ఉదా: కాఫీ, మిరియాలు, పప్పుధాన్యాలు, వరి) సాగు చేయడానికి ప్రోత్సహించారు. ఇటువంటి పంటలకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం, బీజాలు మరియు సాంకేతిక మార్గదర్శనం అందుబాటులో ఉంటుందని తెలిపారు. అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉన్నప్పుడు, దయచేసి %ళి%స్థానిక పోలీస్ స్టేషన్ ఫోన్ నంబర్%ఠి% లేదా 112 కి ఫోన్ చేయండి అని అర్థం కల్పించారు. సమాచారదాతి గుర్తింపు గోప్యంగా ఉంచబడుతుందని హామీ ఇవ్వబడింది.

ఈ సందర్భంగా %+.ఖ.ఎవవసప్త్రఱ% గ్రామ పెద్దలు మాట్లాడుతూ, గంజాయి కి సంబంధించి ఎటువంటి కార్యకలాపాలు మా గ్రామల్లో జరగనివ్వమని, ఒకవేళ ఎటువంటి వివరాలు తెలిసిన తక్షణమే పోలీస్ అధికారులకు తెలియచేస్తామని, గ్రామంలో యువకులకు ఈ విషయాలపై అవగాహనా కార్యక్రమాలు జరిపిస్తామని మాట ఇస్తూ తెలియపరిచారు.

సూపరింటెండెంట్ అఫ్ పోలీస్,

అల్లూరి సీతారామరాజు జిల్లా.

## తొలగించిన వికలాంగుల పెన్షన్ పునరుద్ధరించాలని.. ఐటీడీఏ వద్ద ఆందోళన...




**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 29:** వికలాంగుల పెన్షన్లను పునరుద్ధరించాలని కోరుతూ ఐటీడీఏ వద్ద అల్లూరి సీతారామరాజు జిల్లా వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 75 రూపాయల నుండి పెన్షన్లు తీసుకుంటున్నామని అప్పటిలో లేని ఆంక్షలు ఇప్పుడు ఎందుకు వచ్చాయని ప్రశ్నించారు.ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఆంక్షలు విధించి వికలాంగుల జీవితాలతో ఆడుకుంటున్నారని ఆరోపించారు.గతంలో సదరం సచివాలయ ఆన్లైన్ సర్టిఫికెట్లు అదే ప్రభుత్వ వైద్యులు నిర్ధారించి ఇచ్చిన వినని ఆలా ఐతే నిర్ధారించిన వైద్యులపైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఏ ఉపాధి లేక వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వికలాంగుల పెన్షన్లను పొందుకొని కుటుంబ పోషణచేసుకుంటున్నామని. నోటీసులు ఇచ్చి అర్ధాంతరంగా పెన్షన్లను నిలిపివేయడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమ పెన్షన్లను పునరుద్ధరించాలని ప్రభుత్వానికి కోరారు అల్లూరి జిల్లా పాడేరు వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు.

## ఘనంగా మాతృభాష, క్రీడా దినోత్సవ వేడుకలు...!





**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు 29:** మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో, దౌనూరు గిరిజన సంక్షేమ పాఠశాలలో మాతృభాష, క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఈ సందర్భంగా మాతృభాష, క్రీడా దినోత్సవం కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ... మన మాతృభాష కాపాడుకోవలసిన బాధ్యత మన అందరి మీద ఉందని అన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ... తెలుగు భాష గొప్పతనాన్ని వ్యక్తీకరించే పాటలు పాడారు. అలాగే జాతీయ క్రీడా దినోత్సవం ప్రముఖ హాకీ క్రీడా మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ దినోత్సవం సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ... క్రీడల శారీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా కలగజేస్తాయన్నారు. క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణలో పెంపొందిస్తాయన్నారు, మాతృభాష, క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె సుధా, వైస్ ప్రిన్సిపాల్ వికేటి మహాలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ ఎల్ రమణమ్మ, పి మంగమ్మ, బి కుమారి, శ్రీవిద్య, రాజు బాబు, పుష్ప, శ్రీనివాసులు, వెంకటరమణ, శేఖర్, భువనేశ్వరి, సీత, పాల్గొన్నారు. అలాగే దౌనూరు గిరిజన సంక్షేమ పాఠశాలలో మాతృభాష, క్రీడ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు జి అప్పలకొండ, వ్యాయామ ఉపాధ్యాయులు సిగ్గే పోతురాజు కు పాఠశాల సిబ్బంది దుస్సాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏవి రవికుమార్, గిడుగు వెంకట రామమూర్తి, జలుమూరి వెంకట గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 66 వార్డులో సిద్ధి వినాయక చవితి మహోత్సవాలు



**గాజువాక పెన్ పవర్, ఆగస్టు 29:**జీవీఎంసీ 66 వార్డులో శ్రీ సిద్ధి వినాయక చవితి మహోత్సవం సందర్భంగా అజీమాబాదు నందు భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 66 వార్డు మాజీ కార్పొరేటర్ 66వ వార్డు ఇంచార్జ్ మహమ్మద్ రఫీ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ స్వర్ణపుడి రాంబాయి , స్వర్ణపుడి సత్యనారాయణ పాల్గొన్నారు.

## కుటుంబ మనస్పర్ధలతో నడిరోడ్డుపై నిప్పంటించుకున్న వ్యక్తి





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 29:** తూర్పు నియోజకవర్గం 13వ వార్డు లాస్ట్ బస్ స్టాప్ వద్ద కుటుంబ మనస్పర్ధలు కారణంగా ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పు అంటించుకున్న స్థానిక నివాసి పుట్టాచిన్నారావు 40.అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొంతకాలంగా గారితో కుటుంబం మధ్య తగాదాల కారణంగా మనస్థాపన గురైన అతను శుక్రవారం ఉదయం ఒంటిపై పెట్రోల్ పోసుకొని పండించుకున్నాడు .నిప్పంటిచుకున్నాడు. హఠాత్ పరిణామానికి సమీప ప్రజలు భయాందోళనకు గురయ్యారు కొందరు వెంటనే పోలీసులకు,108 కి సమాచారం అందిచారు. సిఐ ఆదేశాలతో పోలీసులు ఘటనా స్థలికి చేరుకొన హెడ్ కానిస్టేబుల్ రెడ్డి శేఖర్. కానిస్టేబుల్ ప్రసాద్.అతడిని 108 సిబ్బందితో కలిసి కె జి హెచ్ కి తరలించారు.ఆరిలోవ సీఐ హెచ్ మల్లేశ్వరరావు. కేసును పరిశీలిస్తున్నారు.

# ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు






- ప్రధాన రహదారులపై నో పార్కింగ్ స్థలాలలో వాహనాలు నిలిపితే జరిమానా
- నో పార్కింగ్ జోన్ లపై దృష్టి సారించండి
- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**పాడేరు, పెన్ పవర్,ఆగష్టు 29:** ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు, నో పార్కింగ్ జోన్ లపై దృష్టి సారించాలి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి అని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ అన్నారు.

రహదారి ప్రమాదాల నివారణకు అన్ని వర్గాల వారికి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జరిగిన రహదారి భద్రతా సమావేశంలో జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలపై ఆరా తీశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నో పార్కింగ్ జోన్ లపై దృష్టి సారించాలి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలి, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రమాదాల సమాచార నివేదికలను ఎప్పటికప్పుడు అందించి కేసులు పరిష్కార చర్యలు వెంటనే చేపట్టాలన్నారు. జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి, వైద్య రవాణా తదితర శాఖలు పరస్పర సహకార సమన్వయంతో పని చేయాలని సూచించారు. లైసెన్స్ లేకుండా వాహనం నడపడం నేరమని ప్రత్యేక తనిఖీలు ఏర్పాటు చేసి నివారించాలన్నారు.

నో పార్కింగ్ స్థలంలో పార్కింగ్ చేయకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలి, సంతలలో పార్కింగ్ కి ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారుల్లో ప్రధాన రాదారుల్లో సంతలు జరుగుతున్నాయి వాటికి పంచాయతీ రాజ్, ఆర్అండ్ బి, పోలీస్, రెవిన్యూ, ట్రాన్స్పోర్ట్ శాఖలు సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ట్రాఫిక్ మేనేజ్మెంట్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రత్యేక పోస్ట్ లు నిర్వహించి ప్రభుత్వ ఉద్యోగులు తప్పక హెల్మెట్ ధరించేలా చూడాలన్నారు. బస్సు షెల్టర్ కావలసిన చోటా ఏర్పాటు చేయాలని అలాగే సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.

జాతీయ రహదారి పనులు జరుగున్నప్పటికీ తాత్కాలిక సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. రద్దీ ప్రదేశాలలో పార్కింగ్ ప్రాంతాలను గుర్తించి పార్కింగ్ సమస్య నివారించాలని, అనధికార ప్రాంతాలలో పార్కింగ్ చేసిన వారికి జరిమానాలు విధించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో చింతపల్లి ఎఎస్పి నవ జ్యోతి మిశ్రా , జిల్లా రవాణాదికారి కెవి ప్రకాష్ రావు, జిల్లా రహదారులు భవనాల ఈఈ బాల సుందర బాబు, అదనపు వైద్య ఆరోగ్య అధికారి డా టి ప్రతాప్, పంచాయతీరాజ్ డిఈ జి. నరేన్ కుమార్, ఆర్టీసీ, జాతీయ రహదారుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోతులుమయమైన ఉప్ప రోడ్డు మరమత్తు పనులు తక్షణమే ప్రారంభించాలి

- జై భీమ్ సేవా సంఘం నాయకులు
- పిట్ట నరేష్, సాగోరి రాధాకృష్ణ, కే బి వెంకట్, ఎస్ గిరిబాబు డిమాండ్







**పెన్ పవర్ హుకుంపేట ఆగస్టు29** హుకుంపేట మండలం కొట్నాపల్లి నుండి ఉప్ప వరకు గుంతలు పడ్డ రోడ్డు మరియు స్మశాన వాటికకు రోడ్డు మరియు వెంటనే మరమ్మతులు మరియు బ్రిడ్జి నిర్మాణం. చేయాలని శుక్రవారం. పాడేరు ఐ టి డి ఏ గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జై భీమ్ సేవా సంఘం నాయకులు పిట్ట నరేష్, కె బి వెంకట్, ఎస్ రాధాకృష్ణ, ఎస్ గిరిబాబు డిమాండ్ చేశారు

హుకుంపేట మండలం సుమారు 15 పంచాయితీల మీదుగా పంచాయితీ రాజ్ తారు రోడ్డు భారీ గుంతలు ఏర్పడడంతో మరమ్మత్తులకు నోచుకోక పోవడంతో రోడ్డు పూర్తిగా గుంతలు ఏర్పడ్డాయి దీంతో. 15 గ్రామ పంచాయతీల ప్రజలు మరియు ద్విచక్ర వాహందారులు మరియు ఆటోలు, ఆర్టీసీ బస్సు సైతం భారీ గుంతలకు చాలా ఇబ్బందులకు పోతున్నాయని అలాగే వాహనాలన్నీ పాడవుతున్నాయని , గర్భిణీ స్త్రీలకు మండల హెడ్ క్వార్టర్ ఆసుపత్రిలో తీసుకొని వెళు తున్న సమయంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈ రోడ్డు విషయంపై అనేకమార్లు అధికారులు విన్నవించినప్పటికీ ప్రయోజనం లేదని, కనుక తక్షణమే 15 పంచాయితీల ప్రజలకు ఉపయోగపడే తారు రోడ్డు (గుంతల రోడ్డును )ను మరమ్మత్తులు చేయాలని, మరియు స్మశాన వాటికకు రహదారి బ్రిడ్జి ఏర్పాటు చేయాలని శుక్రవారం కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. అధికారులు స్పందించి వెంటనే. రోడ్డు మరమ్మత్తులు పనులు చేయాలని అధికారులను కోరారు.

## మాజీ సర్పంచుకు శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే ఎం. విశ్వేశ్వర రాజు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 29**:అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ పంచాయతీకి చెందిన ఎబులం గ్రామ మాజీ సర్పంచ్ సాగిన రామారావు మరణించిన విషయం తెలిసిన వెంటనే, పాడేరు శాసన సభ్యులు మరియు వైసీపీ జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు శుక్రవారం ఎబులం గ్రామానికి చేరుకొని వారి పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. మాజీ సర్పంచ్ సాగిన రామారావు గ్రామాభివృద్ధిలో ఎంతో కృషి చేసిన వ్యక్తిగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజుతో జీకే వీధి మండల అధ్యక్షుడు కంకిపాటి గిరిప్రసాద్,ఉపాధ్యక్షుడు వంతల అరుణ్ కుమార్,ప్రధాన కార్యదర్శులు వంతల చంటిబాబు, పాంగి చందర్ రావు,లక్కవరపు పేట సర్పంచ్ వీరేంద్ర ప్రసాద్,కో–ఆప్షన్ మెంబెర్ షేక్ దావుద్,జీకే వీధి మాజీ జడ్పీటీసీ మచ్చల మత్స్యరాజు,నాయకులు బాబీ,పాతూను లక్ష్మణ్,కంకిపాటి రామారావు,రమేష్,బూసారి కృష్ణరావు, గెమ్మెల జోగి రాజు, కంకిపాటి నారాయణ, సోబోయి రామూర్తి, పవన్, మార్క్, నూకరాజు, ఈశ్వర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

## గూడెం కాలనీ వినాయక మండపంలో భక్తిశ్రద్ధలతో అన్నసంతర్పణ కార్యక్రమం






**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 29:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధిలోని గూడెం కాలనీ గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం శ్రీ శాంభరి దేవి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గూడెం కాలనీతో పాటు గూడెం ఆర్.వి.నగర్, డేరాలు, నీలవరం, కొత్తగూడెం, ఎర్రవరం వంటి పలు గ్రామాల నుండి భక్తులు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు భారీగా పాల్గొన్నారు. అన్నదానాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ప్రజా ప్రతిభ విలేకరి సాయం రమణ మరియు వారి కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో నిర్వహించబడినది. గూడెం కాలనీ వినాయక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. వినాయక చవితి ఉత్సవాలకు ఆర్థిక సహాయం అందించిన పసుపులేటి వినాయక రావు కుటుంబ సభ్యులను కమిటీ ప్రత్యేకంగా బహుమతులతో సత్కరించింది. అలాగే, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన సాయం రమణ కుటుంబాన్ని గ్రామ ప్రజలు, కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం గూడెం కాలనీ వినాయక మండపాన్ని ఒక భక్తిశ్రద్ధల కేంద్రంగా మార్చింది. గ్రామ ప్రజల ఐక్యత, సహకారం వలన ఈ సేవా కార్యక్రమం విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు.

## మండల కేంద్ర వైన్ షాప్ సీజ్..?



**కొయ్యూరు, పెన్ పవర్ ఆగస్టు29:** మండల కేంద్రంలోని రాజేంద్రపాలెంలో గల కులశేఖర్ వైన్స్ షాపును శుక్రవారం రాత్రి ఎక్సైజ్ శాఖకు చెందిన ప్రత్యేక స్క్వాడ్ సీజ్ చేశారు. ఎమ్మార్పీ ధరల కంటే మద్యాన్ని అధికంగా విక్రయిస్తున్నారన్న అభియోగం పైనా, అలాగే రికార్డులు ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించడం లేదన్న అభియోగంపైనా ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించిన ఎక్సైజ్ స్క్వాడ్ షాపును సీజ్ చేసినట్టు తెలుస్తోంది. కాగా వైన్ షాప్ ఆకస్మికంగా సీజ్ కావడంతో మందుబాబులు ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవడంలో నిమగ్నమయ్యారు.

## జి.ఓ నెంబర్ 3 ప్రత్యామ్యాయం కల్పించాలి.




- స్పెషల్ డిఎస్సి ప్రకటించాలి గిరిజన అభ్యర్థులను ఆదుకోవాలి.
- ఆదివాసీ గిరిజనసంఘం ఎస్ఎఫ్ఐ యువజన సంఘం రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్.

**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు,29పెన్ పవర్.** మండల కేంద్రంలో గల ఆదివాసి గిరిజన సంఘం కార్యాలయంలోశుక్రవారం నాడు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం,ఎస్ఎఫ్ఐ,యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ ఎన్నికలు ముందు అరకు బహిరంగ సభలో నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జీవో నెంబర్ 3 కు ప్రత్యామ్యాయం తీసుకువస్తామని గిరిజన ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ అభ్యర్థులకు రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారు.కానీ గతంలో ఇచ్చిన 16,347డీఎస్సీలో ఎలాంటి స్పెషల్ డిఎస్సి ప్రకటించకుండా విడుదల చేయడం చాలా బాధాకరం అన్నారు.దీనివల్ల గిరిజన యువత నష్టపోతున్నారని నిరుద్యోగం పెరిగిపోతుందని తక్షణమే జీవో నెంబర్3కి ప్రత్యేమ్యాయం ప్రకటించి పగడబందీగా అమలు చేయాలని.సెప్టెంబర్ 1వ తేదీన జీవో నెంబర్ 3 ప్రత్యామ్యయం చూపాలని,గిరిజన ప్రాంతంలో స్పెషల్ డిఎస్సి ప్రకటించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతాల్లో జరగబోయే నిరసన కార్యక్రమని విద్యార్థులు,నిరుద్యోగులు గిరిజన సంఘాలు,గిరిజన మేధావులు పాల్గొని జయప్రదంచేయాలనీ కోరారు.కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మండంగి.రమణ,తిరుపతిరా ),వెంకటరవు,యువజనసంఘం నాయకులు ఏం.సన్యాసి,బి.సత్యంఎస్ఎఫ్ఐ నాయకులు అనిల్,గంగారావు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని నీళ్లలో మోకాళ్ళ మీద నిరసన



- పీఎం జన్మన్ ద్వారా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్
- గ్రామస్తులతో కలిసి నిరసన వ్యక్తం చేసిన వైసిపి మండల అధ్యక్షుడు, పద్మారావు, సీనియర్ నాయకులు వివిఎన్ మూర్తి.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 29.** మండలంలో గల కించాయిపుట్టు పంచాయితి, వర్కుగుమ్మి గ్రామంలో పీఎం జన్మన్ నిధులతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని నీళ్లలో మోకాళ్ళ మీద నిలబడి గ్రామస్తులతో కలిసి వైసీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు, సీనియర్ నాయకులు జెవివిఎన్ మూర్తి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్రిడ్జి లేకపోవడంతో గ్రామంలో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పిఏం జన్మన్ నిధుల ద్వారా తక్షణమే గ్రామంలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాకాలంలో వరద ఉధృతితో రాకపోకలు స్తంభించి పోతున్నాయని, నిత్యవసర సరుకులు సైతం దొరకని పరిస్థితి నెలకొందని వైసీపీ నాయకుల ఎదుట గ్రామస్తులు తమ గోడును వినిపించారని వారు తెలిపారు. అంతకుముందు గ్రామంలో పర్యటించిన వైసిపి నేతలకు గ్రామస్తులు పుష్ప గుచ్చం ఇచ్చి ఘన స్వాగతం పలికారు. వైసిపి నేతలు గ్రామంలో వినాయక గుడి వద్ద వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో బ్రిడ్జి నిర్మాణానికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ దృష్టికి కూడా తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని గ్రామస్తులతో వైసిపి సీనియర్ నేత జెవివిఎన్ మూర్తి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గొల్లోరి సన్యాసిరావు, కార్యదర్శి చెండా పాపారావు, కృష్ణారావు పాల్గొన్నారు.



# రైల్వేలో రిటైర్ అయిన వారిని తిరిగి నియమించకూడదు : డివైఎఫ్ఐ

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 29 :**
రైల్వే బోర్డు తీసుకున్న రిటైర్ ఉద్యోగులను తిరిగి నియమించే నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఈ మేరకు డీజిల్ లోకో షెడ్ వద్ద కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు.డివైఎఫ్ఐ జిల్లా అధ్య క్షుడు రాజు మాట్లాడుతూ, లోకో పైలట్, అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టులకు రిటైర్ అయిన వారిని తీసుకోవడం వల్ల యువతకు అవకాశా లు దూరమవుతున్నాయని, భద్రతా సమస్యలు పెరుగుతున్నాయని విమర్శించారు. ఇప్పటికే రైల్వేలో లక్షల సంఖ్యలో ఖాళీలు ఉన్నా ప్రభు త్వం నియామకాలు చేయడం లేదన్నారు.
హై లెవల్ కమిటీ సిఫార్సులను పట్టించుకోకుం డా రైల్వే బోర్డు తిరోగమన నిర్ణయాలు తీసుకుం టోందని, ఇది ప్రయాణీకుల భద్రతకు ప్రమాదక రమని పేర్కొన్నారు. ఖాళీలు భర్తీ చేసి, పైలట్లకు తగిన విశ్రాంతి, వారపు సెలవులు కల్పించాలని డిమాండ్ చేశారు.రిటైర్ ఉద్యోగులను తిరిగి నియమించే నిర్ణయం రద్దు చేయకపోతే తీవ్ర ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో బోలేనాథ్, చినబాబు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు

# గాలికొండ,ఏ.దారకొండ పంచాయతీలను గూడెం కొత్తవీధి మండలంలోనే కొనసాగించాలన్న డిమాండ్

**కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన రెండు పంచాయతీల ప్రజలు**




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 29:**గూడెం కొత్తవీధి మండలానికి చెందిన గాలికొండ మరియు ఏ. దారకొండ పంచాయతీల ప్రజలు తమ పంచాయతీలను గూడెం కొత్తవీధి మండలంలోనే కొనసాగించాలని కోరుతూ, జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గాలికొండ సర్పంచ్ కె. బుజ్జిబాబు,ఎ.దారకొండ సర్పంచ్ ఎం. సత్యవతి, మరియు ఉప సర్పంచ్ ఎం. చంటిబాబు నేతృత్వంలో రెండు పంచాయతీల ప్రజలు కలెక్టర్ కార్యాలయం వద్దకు వచ్చి, తమ సమస్యలను వివరించారు.గ్రామస్తులు వార చిలకల లక్ష్మయ్య, చిట్టిబాబు, పండన్న, వెంకటరావు, కొండబాబు, కృష్ణారావు, పండయ్య, శ్రీను, మల్లేశ్వరరావు, రామారావు, ఏలియా, బాలన్న, లకే, గిరిబాబు, హరిబాబు తదితరులు ఉన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ, “ఇప్పటి వరకు మా గ్రామాల అభివృద్ధి గూడెం కొత్తవీధి మండల పరిధిలోనే సజావుగా కొనసాగింది. మాకు ఆ మండలంలోనే అన్ని శాఖలతో సంబంధాలు ఏర్పడిన నేపథ్యంలో, ఇప్పుడు పంచాయతీలను వేరే మండలానికి చేర్చడాన్ని మేము వ్యతిరేకిస్తున్నాం,” అని పేర్కొన్నారు.జిల్లా కలెక్టరుకు తమ డిమాండును వివరించిన వారు, ప్రజల అభిప్రాయాన్ని గౌరవించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.ం

# గురుకుల కళాశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు







**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 29 :-**చింతపల్లిఏపీటీడబ్ల్యుఆర్ జూనియర్ కాలేజ్ లో గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన క్షేత్రం అధికారి ఎ.అప్పలస్వామి మాట్లాడుతూ గిడుగు రామమూర్తి కృషి ఫలితంగానే పాఠ్యపుస్తకాల్లో గ్రాంథిక భాష బదులు వ్యవహారిక భాష వచ్చిందని దానిని సద్వినియోగం చేసుకుని తెలుగు ఉపాధ్యాయులందరూ నైతిక విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు బోధించాలని తెలియజేశారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి కన్వీనర్ కె రామ్మోహన్ రావు మాట్లాడుతూ తెలుగులో అనేక సాహిత్య ప్రక్రియలు ఉన్నాయని, వాటి ద్వారా తెలుగు ప్రపంచంలోనే విశిష్టమైన భాషగా గుర్తింపు పొందిందని ,తెలుగు భాష మనసంస్కృతివారసత్వమని, దానిని సంరక్షించడం మనందరి బాధ్యత అని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాలల కన్వీనర్ ప్రిన్సిపాల్ వై. పారయ్య, స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ కె.వి. రామేశ్వరం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణరావు, తెలుగు భాషా పరిరక్షణ సమితి ప్రతినిధులు రంగబాబు, సనారా, మల్లీశ్వరి మరియు వివిధ పాఠశాలల కళాశాలల తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాఫీ బెర్రి బోరర్ పై కొత్త పాలెం గ్రామంలో అవగాహన కార్యక్రమం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 29:** అల్లూరి సీతారామరాజు గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయితీ కొత్తపాలెం గ్రామంలో కాఫీ బెర్రి బోరర్ (కాఫీ కాయ తొలసు పురుగు) పై అవగాహన సదస్సు కాఫీ లైజన్ వర్కర్ లోత గంగరాజు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హెచ్.ఓ అరుణ కుమారి,ఎఫ్ సి చిన్నారావు హాజరై, ముఖ్య విషయాలను రైతులకు వివరించారు.ప్రత్యేకంగా వర్షాకాలంలో కాఫీ గింజలను ప్రభావితం చేసే కాఫీ బెర్రి బోరర్ వ్యాధి గురించి వివరంగా చర్చించారు. ఈ పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సమయోచిత చర్యలపై శాస్త్రీయ పద్ధతుల్లో రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు పొత్తూరు కొండలరావు, జనసేన పార్టీ పంచాయతీ అధ్యక్షులు మధు కుమార్, సోషల్ మీడియా ఇంచార్జ్ అరడ కోటేశ్వరరావు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు అరడ గాబ్రియేల్, ముర్ల భూపతి యూనిట్ ఇంచార్జ్, అడపా విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.ఇక పలు పంచాయతీలకు చెందిన లైజన్ వర్కర్లు, గ్రామ రైతులు ఈ కార్యక్రమానికి హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకొని, కాఫీ సాగు పట్ల మరింత అవగాహనతో ముందుకు సాగేందుకు సిద్ధమయ్యారు.

# అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 29 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

# మౌలిక సదుపాయాలు కల్పించి, ఉన్నత పాఠశాల మంత్రి లోకేష్ కు వినతి పత్రం



**5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత**

**బిమిలి, పెన్ పవర్, ఆగస్టు 29 :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ మధుర వాడ చంద్రంపాలెం హైస్కూల్ పర్యటనలో భాగంగా శుక్రవారం స్థానిక ఐదవ వార్డు కార్పొ రేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ అయిన మొల్లి హేమలత అత్యధిక విద్యార్థులు చదువుకుంటు న్న రాజీవ్ గృహకల్ప మండల ప్రాథమిక పాఠశా లకు మౌలిక సదుపాయాలు కల్పించి, అదే ఆవరణంలో ఉన్నత పాఠశాల ను కూడా ఏర్పాటు చేయాలని మంత్రి నారా లోకేష్ ను కోరారు. అనంతరం ఆమె వార్డు పరిధిలో రాజీవ్ గృహకల్ప, మాలిక వలస, బోరవాని పాలెం, శారదనగర్, జె ఎన్ ఎన్ యు ఆర్ ఎమ్ పి పి 1 కాలనీ తదితర ప్రాంతాల విద్యార్థులు హైస్కూల్ కు వెళ్లాలంటే సుమారు 5 కిలోమీట ర్లు జాతీయ రహదారిని దాటుకుంటూ వెళ్లవల సి వస్తుందని, జాతీయ రహదారిని దాటే క్రమంలో చాలామంది ప్రమాద బారిన పడుతు న్నారని, కావున అత్యధిక జనాభా కలిగిన ప్రాంతం కనుక రాజీవ్ గృహకల్ప ప్రాథమిక పాఠశాల ఆవరణం లోనే ఉన్నత పాఠశాల ను కూడా ఏర్పాటు చేయాలని, అలాగే గత ప్రభుత్వంలో నాడు నేడు పథకం లో భాగంగా అదనపు తరగతి భవనాలు అసంపూర్తిగా నిర్మితమై ఉన్నాయని, వెంటనే ఆ తరగతి భవనాల నిర్మాణం పూర్తి చేయాలని వివరించి వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం స్వీకరిం చి మంత్రి లోకేష్ క్షేత్రస్థాయిలో అధికారులతో పరిశీలన చేసి వీలైనంత తొందరలోనే రాజీవ్ గృహకల్ప ప్రాథమిక పాఠశాల కు మౌలిక సదు పాయాలు కల్పన మరియు హై స్కూల్ ఏర్పా టుపై తగు చర్యలు తీసుకుంటామని కార్పొరే టర్ హేమలతకు తెలియజేయడం జరిగింది.

# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కట్టుబాటు





**అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**

**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 29 :** జిల్లా పోలీస్ సిబ్బందిలో సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేందుకు “పోలీస్ వెల్ఫేర్ డే” కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది సంక్షేమమే మా ప్రాధాన్యమని, వారి వ్యక్తిగత, వృత్తిపరమైన మరియు శాఖాపరమైన సమస్యలను ప్రత్యక్షంగా విని, తక్షణ పరిష్కారం కోసం కృషి చేస్తాను. ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం వరకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. వెల్ఫేర్ డేలో భాగంగా ఎస్పీ తన చాంబర్‌లోనే సిబ్బందిని వ్యక్తిగతంగా పిలిపించి, వారి విజ్ఞాపనలను స్వీకరించారు. అనంతరం సంబంధిత శాఖాధికారులను ఆదేశించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ఇలాంటి వెల్ఫేర్ కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తామని, ప్రతి పోలీస్ సిబ్బంది తన సమస్యను నిర్మొహమాటంగా తెలియజేయాలని ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు.

# ఆర్టీసీ ప్రయాణికులకు తృటిలో తప్పిన ప్రమాదం

స్టాఫ్





**పరిమితికి మించి ప్రయాణికులతో ప్రయాణం ప్రమాదానికి కారణమా,,!**

**రవాణా శాఖ పరిమితులు ప్రమాణాలు ప్రభుత్వ రవాణా వాహనాలకు వర్తింపవా,,!**

**ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు అధికారులే సమాధానం చెప్పాలి లేదా వారికే తెలియాలి**

**చాకచక్యంగా వ్యవహరించి ప్రయాణికులను రక్షించిన ఆర్టీసీ డ్రైవర్,కండక్టర్**

**ప్రమాదాన్ని మొదట గుర్తించి డ్రైవర్ ను అప్రమత్తం చేసిన ఆటో డ్రైవర్ కావడం విశేషం**

**రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 29:** విశాఖ నగరం శంకరమఠం హైవే పెట్రోల్ బంక్ సమీపంలో శుక్రవారం ఉదయం కూర్మన్నపాలెం నుంచి విజయనగరం వెళ్తున్న ఆర్టీసీ బస్సు దగ్ధమైంది అయితే డ్రైవర్ అప్రమత్తమై ప్రయాణికులని కిందకు దించి వేయడంతో ఎటువంటి ప్రాణం నష్టం జరగలేదు. ఆ సమయంలో పరిమితికి మించి ప్రయాణికులు ఉన్నట్లు ఆరోపణలు ఉన్న వాస్తవాలు తెలియజేస్తుంది.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న టీటీడీ బోర్డు మెంబర్ ఆనంద సాయి





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 29 :** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ బి.ఆనంద సాయి శుక్రవారం స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె తిరుమలేశ్వరరావు స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తం ఆలింగనము, తదుపరి స్వామివారి దర్శనము, అనంతరము వేద పండితులచే వేద ఆశీర్వచనము ఇప్పించి, స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. వీరితో పర్యవేక్షణ అధికారి త్రిమూర్తులు సీనియర్ సహాయకులు సూర్యనారాయణ ఉన్నారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న భీమవరం ఎమ్మెల్యే రామాంజనేయులు







**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 29 :** శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలం, భీమవరం ఎమ్మెల్యే, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పిఏసి) చైర్మన్ పులపర్తి రామాంజనేయులు శుక్రవారం శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సహాయ కార్యనిర్వాహణాధికారి కె. తిరుమలేశ్వరరావు స్వాగతం పలికారు. ముందుగా కప్పస్తంభం ఆలింగనం, బేడా మండపం ప్రదక్షిణ అనంతరం, స్వామివారి దర్శనం చేసుకున్నారు.
తదుపరి వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందించగా, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె తిరుమలేశ్వరరావు స్వామివారి ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షణాధికారి త్రిమూర్తులు, సీనియర్ నాయకుడు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా నందిగామకు ప్రయాణమైన శ్రీ స్వామివారి ప్రచార రథం





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 29 :** శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామివారి దేవస్థానం, సింహాచలం తరపున, ఎన్టీఆర్ జిల్లా నందిగామలోని వాసవి మార్కెట్‌లో జరగబోయే 43వ గణపతి వార్షికోత్సవ మహోత్సవంలో భాగంగా స్వామివారి కళ్యాణోత్సవాన్ని నిర్వహించనున్నారు. ?గణపతి ఉత్సవ కమిటీ వాసవి మార్కెట్, నందిగామవారు ఆహ్వానం మేరకు, 2025, ఆగస్టు 30 శనివారం ఈ వేడుక వైభవంగా జరగనుంది. ఈ సందర్భంగా సింహాచలం ఆలయం నుండి స్వామివారి ఉత్సవ విగ్రహాలు మరియు ప్రత్యేక ప్రచారరథం నందిగామకు ప్రయాణమైంది. ఆలయ ప్రధానార్చకుల ఆధ్వర్యంలో ఈ కళ్యాణోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించబడుతుంది. ?ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ వర్గాలు కోరాయి. గణపతి ఉత్సవ కమిటీ, వాసవి మార్కెట్ ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడంలో కమిటీ నిమగ్నమై ఉంది. ?ఈ వేడుక గణపతి ఉత్సవ కమిటీ, వాసవి మార్కెట్, నందిగామ ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది.

## కోర్టు ఆదేశాలతో భూ కబ్జాకు ప్రయత్నించిన వైసీపీ నాయకుల పై కేసు నమోదు .

**పరవాడ ( పెన్ పవర్) ఆగస్టు 29:**భూ వివాదంలో ప్రతీకారంతో రెచ్చిపోయిన గ్యాంగ్ బలవంతంగా దౌర్జన్యంతో భూ కబ్జాకు చేసిన ప్రయత్నం ఫలించలేదు. చివరకు కోర్టు జోక్యంతో పరవాడ పోలీసులు సర్పంచ్ తో సహా ఏడుగురుపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. బాధితులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని వెన్నలపాలెం గ్రామానికి చెందిన కొండూరు దేముడు 2023 వ సంవత్సరం సెప్టెంబర్ నెల 17వ తేదీన సాయంత్రం ఏడు గంటలకు తన చేలోకి వెళ్తుండగా వెన్నెల అప్పలనాయుడు, వెన్నెల దినేష్, వెన్నెల అప్పారావు మరో నలుగురితో కలిసి అడ్డగించి బలవంతంగా సమీప పొలాలలోకి ఎత్తుకెళ్లి ఖాళీ స్టాంప్ పేపరు, తెల్ల కాగితాలపై సంతకాలు తీసుకునేందుకు ప్రయత్నించారనీ అన్నారు. దీనిని తాను తీవ్రంగా వ్యతిరేకించిన తన మెడ పై వెన్నెల అప్పారావు కత్తిని పెట్టి సంతకాలు పెట్టుకుంటే చంపుతామని బెదిరించినట్టు ఆ సమయంలోనే పరవాడ పోలీసులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. అయితే అప్పట్లో పరవాడ పోలీసులు కేసు నమోదు చేయలేదు అన్నారు. అనంతరం అదే నెల 29వ తేదీన అనకాపల్లి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశానని అయినా ఫలితం లేకపోవడంతో. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తనను బలవంతంగా ఎత్తుకెళ్లి ఖాళీ స్టాంపు పేపర్లపై సంతకాలు తీసుకొనేందుకు చేసిన ప్రయత్నాన్ని స్థానికులు అడ్డుకునేందుకు ప్రయత్నించగా వారిని సైతం బైకంపితులను చేశారని తెలిపారు. వెన్నెల పాలెం సర్పంచ్ అయినా వెన్నెల అప్పారావు అప్పట్లో అధికార పార్టీ నాయకుడిగా ఉండటంతో పోలీసులు చర్యలు చేపట్టలేదని పేర్కొంటూ అనకాపల్లి 11వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో ప్రైవేట్ కేసు వేశానన్నారు. వెన్నెల అప్పలనాయుడు, వెన్నెల దినేష్ తమకి మధ్య అనకాపల్లి 3వ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఒరిజినల్ సూట్ 295/2025 పర్మినెంట్ ఇంజక్షన్ కోసం వివాదం నడుస్తుందన్నారు. ఈ భూ వివాదంతో కక్షపెంచుకున్న గ్యాంగ్ తమ నుంచి బలవంతంగా సంతకాలు తీసుకునే ప్రయత్నం చేశారని కోర్టులో నివేదించామని అన్నారు. దీనిపై అనకాపల్లి 11వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ సిఆర్పిసి సెక్షన్ 156 (3) ప్రకారం కేసు నమోదు చేయాల్సిందిగా పరవాడ పోలీసులను ఆదేశించారనీ. కోర్టు ఉత్తర్వులు పై పరవాడ పోలీసులు క్రైమ్ నెంబర్ 221/2025 తో ఏడు సెక్షన్ల కింద ఏడుగురుపై కేసు నమోదు చేసి కోర్టుకు నివేదించారనీ అన్నారు. పోలీసులు నమోదు చేసిన కేసులో పై ముగ్గురితోపాటు పైలా సన్యాసిరావు, వెన్నెల సింహాద్రి, వెన్నెల మహేష్, పైల సత్యనారాయణ లు ఉన్నారని తెలిపారు.

## సింహాద్రినాధుడిని దర్శించుకున్న డాక్టర్ జి. సతీష్ రెడ్డి





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్ట్ 29 :** సింహాద్రి పర్వతంపై వెలసి ఉన్న శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి దేవస్థానంలో శుక్రవారం దేశ ప్రఖ్యాత శాస్త్రవేత్త, రక్షణ రంగంలో విశిష్ట సేవలు అందించిన డాక్టర్ జి.సతీష్ రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు.
సతీష్ రెడ్డి డిఆర్డిఓ మాజీ చైర్మన్, రక్షణశాఖ (ఆర్%డ% డి) మాజీ కార్యదర్శి, రక్షా మంత్రికి శాస్త్రీయ సలహాదారు, ఏఈ,ఎస్ఐ అధ్యక్షుడు, జాతీయ భద్రతా సలహా బోర్డు (ఎన్ఎస్ఏబి) సభ్యుడు మాత్రమే కాకుండా, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గౌరవ సలహాదారు (క్యాబినెట్ ర్యాంక్) గా వ్యవహరిస్తున్నారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె.తిరుమలేశ్వరరావు స్వాగతం పలికారు. ఆలయ ఆచార సంప్రదాయాల ప్రకారం దర్శనానికి ఏర్పాట్లు చేశారు. ముందుగా ఆయన స్వామివారి కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని, అనంతరం శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు ఆయనకు వేదాశీర్వచనం అందజేసి, ఆలయ వర్గాల తరఫున శేషవస్త్రం మరియు ప్రసాదాలు సత్కారంగా సమర్పించారు. ఈ సందర్భంలో ఆలయ పర్యవేక్షణాధికారి బరువు సత్య శ్రీనివాస్, దేవస్థానం పి.ఆర్.ఓ నాయుడు తదితరులు పాల్గొన్నారు.
సింహాద్రినాధుడి దివ్య దర్శనం అనంతరం డాక్టర్ సతీష్ రెడ్డి అత్యంత ఆనందభరితులయ్యారు. దేశ రక్షణ రంగంలో శాస్త్రీయ ప్రగతికి సింహాద్రినాధుడి కటాక్షం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## తోకరాయి గ్రామానికి పునరావాసం కల్పించాలి

**గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఎంపీపీ బోయిన కుమారి వినతి**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 29:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం దారకొండ పంచాయితీలోని తోకరాయి గ్రామానికి పునరావాసం కల్పించాలని కోరుతూ, ఎంపీపీ బోయిన కుమారి శుక్రవారం పాడేరులో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.గత సంవత్సరం జరిగిన భారీ వర్షాలు మరియు కొండచరియల విరిగిపడటం వల్ల తోకరాయి గ్రామస్తులు తీవ్రమైన నష్టాలను చవిచూశారని, వరదలకు ఇళ్లు, సాగుభూములు, జీవనోపాధి దెబ్బతిన్నాయని ఆమె వినతిపత్రంలో పేర్కొన్నారు. గ్రామస్తులకు తగిన పునరావాసం కల్పించాలని, ప్రభుత్వ సహాయం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడి రామన్న, గ్రామస్తులు మోహన్ రావు మరియు ఇతరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం త్వరితగతిన స్పందించి, వారికి ఆశ్రయం కల్పించాలని ఆశిస్తున్నారు.

## విశాఖ జిల్లాలో 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏఐ ల్యాబ్స్





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 29 :**విద్యార్థులే భవిష్యత్, మన ఆస్తి, సంపద అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నా రు. సైయెంట్ ఫౌండేషన్ సహకారంతో రూ.8 కోట్లు వ్యయంతో విశాఖ జిల్లాలో 50 ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఏఐ, స్టెమ్, రోబో టిక్స్ ల్యాబ్స్‌ను రాడిసన్ బ్లూ రిసార్ట్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. చంద్రంపాలెం జడ్పీ హైస్కూల్‌లో కూడా ఏఐ ల్యాబ్స్‌ను లాంఛనం గా ప్రారంభించిన లోకేష్ విద్యార్థుల ప్రాజెక్టుల ను పరిశీలించారు. "భవిష్యత్‌లో ఏఐ ఇండస్ట్రి యల్ రివల్యూషన్ రానుంది. ఏఐ ద్వారా ఏ సమస్యకైనా పరిష్కారం లభిస్తుంది. విద్యా సంస్కరణల్లో ఉపాధ్యాయుల పాత్ర కీలకం. పాఠశాలలు రాజకీయాలకు దూరంగా ఉండా లన్నది ప్రభుత్వ లక్ష్యం" అని మంత్రి పేర్కొ న్నారు. సైయెంట్ ఫౌండర్ బీవీఆర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, "ఏఐ వినియోగం భవిష్యత్‌లో మరింత పెరుగుతుంది. విద్యార్థులు ఇప్పటి నుంచే నేర్చుకుంటే రాణిస్తారు" అన్నారు. పాఠశాల విద్య బలోపేతం కోసం మోహన్ రెడ్డి అడ్వైజరీ కౌన్సిల్ ఛైర్మన్‌గా ఉండాలని లోకేష్ సూచించారు.

ఈ కార్యక్రమంలో బీవీఆర్ మోహన్ రెడ్డి, పల్లా శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ భరత్, ఎమ్మెల్యే గణబాబు








**ఎన్ఏడి, పెన్ పవర్, ఆగస్టు 29 :** జీవీఎంసీ 90వ వార్డు, విమాననగర్, డబుల్ రోడ్, ఎన్ఏడి కొత్తరోడ్డు నందు విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీ భారత్, ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు చేతులు మీదగా కాలనీవాసులు ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు క్రీ.శే నందమూరి తారకరామారావు విగ్రహన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీ భారత్ మాట్లాడుతూ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని, రాష్ట్రం ఆర్థికంగా వెనుకబడిన కూటమి పాలనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ

నందమూరి తారకరామారావు విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విమాననగర్ అసోసియేషన్ సభ్యులను పేరు పేరున అభినందించారు. ఆంధ్రప్రదేశ్ లో పేదవాడికి సంక్షేమ పథకాలు అమలకు శ్రీకారం చుట్టిన మహనీయుడని, తెలుగువారికి ఆరాధ్యదైవం అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో

90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడీ రమణ మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళానాయకులు, అసోసియేషన్ సభ్యులు పలువురు పాల్గున్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన దాడి రమేష్ నాయుడు





**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 29 :** జీవీఎంసీ 92వ వార్డు, వెంకటాపురం, ఎస్సీ, బీసీ కాలనీ, కంపరపాలెం సచివాలయాల్లో స్మార్ట్ రేషన్ కార్డులను తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాడి రమేష్ నాయుడు చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కంపర ఆనంద్, తాతబాబు, అప్పలరాజు, నూకరాజు, సురేష్ మరియు మహిళా నాయకులు చింతాడ పద్మ, కంపర నాగమణి, కాంట్రాక్టర్, టిడిపి నాయకుడు చంద్రనగర్ తుంపాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి సదస్సు సభను సందర్శించిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**ఎన్ఏడి, పెన్ పవర్, ఆగస్టు 29 :** జీవీఎంసీ 90%ఝు% వార్డు, ఎన్ఏడి జంక్షన్ వద్ద సెప్టెంబర్ 1, సోమవారం జరగబోయే స్త్రీ శక్తి (ఉచిత బస్సు ప్రయాణం ) సదస్సు సభ ప్రాంగణాన్ని ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు సందర్శించి, పరిశీలించారు. ఎమ్మెల్యేతో పాటు 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడీ రమణ, కూటమి నేతలు మూర్తి యాదవ్, వై. తిరుమలరావు, యలమంచిలి ప్రసాద్, శరగడం అరుణ్, బాబీ, నరవ అనూష తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా స్వామివారి స్వాతి హోమం



**వేదమంత్రాలతో పులకించిన సింహగిరి**

**భక్తజన సందోహంతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం**





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 29 :** దక్షిణ భారతదేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా నిలిచిన సింహాద్రి శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి దేవస్థానంలో శుక్రవారం స్వామివారి స్వాతి హోమం మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. సింహగిరి అంతా భక్తజన హర్షధ్వానాలతో, హరినామస్మరణతో కోలాహలంగా మారింది. స్వామివారి జన్మనక్షత్రం స్వాతి పురస్కరించుకుని మొత్తం 49 జంటలు ప్రత్యక్ష, పరోక్షంగా స్వాతి హోమంలో పాల్గొని పుణ్యఫలాన్ని పొందారు.

తెల్లవారుజామునే ఆలయ అర్చకులు ప్రభాత ఆరాధనలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఉత్తర రాజగోపురం కళ్యాణ మండపంలో ప్రత్యేకంగా ఆస్తాన మండపాన్ని అలంకరించి, ఒకవైపు గోవిందరాజు స్వామి, మరోవైపు సుదర్శన చక్ర పెరుమాళ్ ను ప్రతిష్టించి వేదమంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రోక్తంగా కార్యక్రమాలు చేపట్టారు.

ఆలయ స్థానాచార్యులు డా.టి.పి. రాజగోపాల్ ఆధ్వర్యంలో అర్చక స్వాములు కలశారాధన, మండపారాధనలు, బింబారాధనలు నిర్వహించారు.

అనంతరం నృసింహ స్వామి అష్టోత్తర శతనామావళి పూజ భక్తులచే జరిగి, ప్రత్యేక పూజలు గావించబడ్డాయి. అగ్ని ప్రతిష్టాపన, పంచశుక్త పఠనం, నృసింహ సుదర్శన మూలమంత్రాల అవహన శాస్త్రోక్తముగా జరిగి, మహా పూర్ణాహుతి అనంతరం పవిత్ర జలాలతో ఆలయ ప్రదక్షిణ చేసి భక్తులకు తీర్థప్రోక్షణ గావించారు. వేదపండితుల ఆశీర్వచనాల తరువాత భక్తులకు యజ్ఞప్రసాదం పంపిణీ చేయబడింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సదుపాయాలు కల్పించారు. ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు ఆదేశాల మేరకు, సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణాధికారి బరువు సత్య శ్రీనివాస్ పర్యవేక్షణలో సిబ్బంది అప్రమత్తంగా సేవలందించారు. ఈ మహోత్సవం సింహాద్రినాధుడి దివ్యదర్శనం పొందిన భక్తులు పరవశించి ఆనందభరితులయ్యారు.

## చౌడుపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ లో తెలుగు భాష- జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలు



**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 29 :-**చింతపల్లి మండలంచౌడుపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో తెలుగు భాష మరియు జాతీయ క్రీడ దినోత్సవల సందర్భంగా తెలుగు పండితులు బేరిబేడి సన్యాసిరావు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు బోండా శివకుమార్ సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా మన మాతృభాష తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రస్తుతం భాషలో జరుగుచున్న మార్పులు గూర్చి వివరించడం, క్రీడా దినోత్సవం సందర్భంగా క్రీడలు ప్రతి ఒక్కరికి మానసిక ఉల్లాసాన్ని శారీరక దారుఢ్యం కాపాడుకోవడానికి అత్యంత అవసరం అని నేటి ఒత్తిడి జీవితంలో క్రీడలు అత్యంత ప్రాధాన్యత సంతరించు కున్నాయని జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షులు యువి గిరి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నమ్మి సూర్యనారాయణ మరియు కె తిలక్, ఏపీ సీపీఎస్సీ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, గ్రామ పెద్దలు కోరాబు కరణానిది, పాఠశాల కమిటీ వైస్ చైర్మన్ హిమజ మహిళా సంఘం వరలక్ష్మి, పద్మ కుమారి, వసంత కుమారి, రమా కుమారి, లలిత మొదలగువారు పాల్గొన్నారు

## ఇండియన్ ఫుడ్ మాన్యుఫ్యాక్టరింగ్ సమ్మిట్‌లో జీకే వీధి అభ్యుదయ రైతులు

### విశాఖపట్నం నోవాటెల్ హోటల్‌లో రాష్ట్ర స్థాయి సమావేశం




**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు 29:**అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్తవీధి మండలానికి చెందిన అభ్యుదయ రైతులు రామలక్ష్మి గడుతూరి, అడపా పూర్ణచంద్రరావు మరియు అడపా లక్ష్మి శుక్రవారం విశాఖపట్నంలోని నోవాటెల్ హోటల్‌లో నిర్వహించబడిన 3వ ఎడిషన్ ఇండియన్ ఫుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ సమ్మిట్ లో ప్రత్యేక ఆహ్వానం మేరకు పాల్గొన్నారు. కాఫీ, అల్లం, పసుపు మరియు రాజ్మా బీన్స్ వంటి ఆర్గానిక్ ఫార్మింగ్‌లో విశేషంగా దూసుకుపోతున్న ఈ రైతులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఆహార ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖ తరపున ఆహ్వానించబడి, రాష్ట్ర స్థాయి వేదికపై తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ విషయాన్ని రామలక్ష్మి గడుతూరి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, "నిరుద్యోగ యువత ఫుడ్ ప్రాసెసింగ్ మరియు తయారీ రంగాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి" అని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాన్యుఫ్యాక్చరింగ్ రంగంపై చర్చలు, కొత్త పెట్టుబడులకు అవకాశాలు, రైతుల భాగస్వామ్యం వంటి అంశాలపై ఈ సమావేశం విశేషంగా కేంద్రీకృతమైంది. అభ్యుదయ రైతుల ఈ పాల్గొనడం, గ్రామీణ వ్యవసాయవేత్తలకు మార్గదర్శకంగా నిలుస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

## విఘ్నేశ్వరుడి అన్న దానానికి వాసుపల్లి రూ.10,000 విరాళం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 29:**దక్షిణ నియోజకవర్గంలో శ్రీ వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా జరుగుతున్న అన్నదానా నికి మాజీ ఎమ్మెల్యే, దక్షణ వైఎస్ఆర్సీపి సమ న్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 10, 000 విరాళం అందజేశారు. ఆశీలమెట్ట కార్యా లయంలోశు క్రవారం నిర్వాహకులు సోల్జర్ పేట యూత్ బాయ్స్ కి సొంత నిధులతో నగదును అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాల్లో స్వామివారిని ఆరాధిస్తూ నిర్వహిం చే ఇటువంటి అన్నదానాలలో నవరాత్రులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించుకొని కడుపు నింపుకునే పేదలు ఎంతో మంది ఉన్నారన్నారు. ఆకలితో అలమటించే పేదల ఆకలి తీర్చడంలో కూడా ఇటువంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. తాను విశాఖలో భారీ గణనాథుడిని ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహించా మన్నారు తన పేరులోనే స్వామివారు ఉండటం తన అదృష్టంగా భావిస్తానన్నారు. పేదలకు సేవ చేయడంలో తాను ఎప్పుడు ముందుంటానని వాసుపల్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షుడు గురజాపు రవి, అసోసియేషన్ అధ్యక్షుడు బుడ్డి, చోడిపిల్లి, నూక రాజు, సిహెచ్ ధనరాజు, లండా నూక రాజు, సి హెచ్ సతీష్, లోకేష్, అమర దేవి తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యం- మంత్రి నారా లోకేష్





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 29 :** 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ఆర్థికవ్యవస్థను %వి%2.4 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే కూటమి ప్రభు త్వ లక్ష్యం అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. విశాఖప ట్నంలోని వైజాగ్ కన్వెన్షన్స్‌లో ఐసిఎఐ ఆధ్వ ర్యంలో జరిగిన అర్థసమృద్ధి%-%2025' సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించా రు.లోకేష్ మాట్లాడుతూ.ఐటి విప్లవం లాగా, రాబోయే ఎఐ విప్లవంతో ఆంధ్రప్రదేశ్ లాభపడే లా చర్యలు తీసుకుంటున్నామని, అసెంబ్లీలో కూడా ఎఐ ఆధారిత విశ్లేషణ సాధనాలను విని యోగిస్తున్నామని తెలిపారు.చార్టర్డ్ అకౌంటెం ట్లు (సి ఎ లు) కేవలం ఆడిటర్లుగా కాకుండా అభివృద్ధికి మార్గదర్శకులుగా, రాష్ట్ర బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని పిలుపునిచ్చారు. విశాఖలో అకౌంటింగ్, ఆడిటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని ఐసిఎఐ చొరవ చూపాలన్నారు.భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్త యిన తర్వాత ఉత్తరాంధ్ర రూపురేఖలు మార బోతున్నాయని, గూగుల్ సహా అనేక అంతర్జా తీయ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులకు వస్తున్నాయని వెల్లడించారు.ప్రాంతాలవారీగా అభివృద్ధి ఒకే రాజధాని అభివృద్ధి వికేంద్రీకరణ ప్రభుత్వ ధ్యేయమని లోకేష్ తెలిపారు.

అనంతపురంలో ఆటోమోటివ్, కర్నూలులో రెన్యూవబుల్ ఎనర్జీ, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ప్రకాశంలో సిబిజి, గుంటూరు-కృష్ణాలో క్వాంటమ్ వ్యాలీ, గోదావరి జిల్లాల్లో ఆక్వా, ఉత్తరాంధ్రలో ఐటీ, ఫార్మా, లాజిస్టిక్స్ పరిశ్రమలకు ప్రాధాన్యతనిస్తామని పేర్కొన్నారు.

సి.ఎ.ల పాత్రపై లోకేష్ దృష్టి మీరు కేవలం రికార్డు కీపర్లు కాదు, భారతదేశ నిర్మాణ శిల్పు లు. భవిష్యత్‌లో ఎ %×% ఆధారిత ఆడిట్లు, బ్లాక్‌చెయిన్ పారదర్శకత, ఈ స్ జి ఆధారిత నివేదికలు, స్టార్టప్స్, ఎం ఎస్, ఎం ఈ మంలకు మార్గనిర్దేశం చేయాలి. సంపదను కేవలం రక్షించ డం కాదు,సృష్టించే దిశగా ఆలోచించాలి" అని సిఎలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలోఎంఎస్ఎంఇ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఐసిఎఐ ఉపాధ్యక్షుడు ప్రసన్నకుమార్, సదరన్ రీజియన్ వైస్ చైర్మన్ ముప్పాళ్ల సుబ్బారావు, ఐసిఎఐ విశాఖ బ్రాంచి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని "సిటీ ఆఫ్ డెస్టినీ"గా మాత్రమే కాకుండా ప్రపంచ స్థాయి ఫైనాన్స్, ఇన్నోవేషన్, టెక్నాలజీ హబ్‌గా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ సంకల్పమని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.



## ఫిల్మ్ నగర్ భూ కేటాయింపుపై లోకేష్ హామీ





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, ఆగస్టు 29 :**వైజాగ్ ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ భూ కేటా యింపు దస్త్రంలో దొర్లిన పొరపాటు సరి చేస్తా మని ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. మధురవాడ వి కన్వెన్షన్ లో ఫిల్మ్ నగర్ ప్రతినిధులు శుక్రవారం లోకేష్ ను కలిశారు. ఫిల్మ్ ఇండస్ట్రీ విశాఖ రావాలనే ఉద్దేశంతో 2015లో ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారని చెప్పారు. తిమ్మాపురం రామానా యుడు స్టూడియో వద్ద 5 ఎకరాల భూమిని లీజు పద్ధతిన ఏడాదికి రూ.10 లక్షలకు కేటాయించారు. అయితే లీజు గడువును ఆ ఉత్తర్వుల్లో ఎక్కడా పేర్కొనకపోవడంతో సాంకేతక సమస్య వచ్చింది. దీనిపై భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఇప్పటికే తనతో మాట్లాడారని.. లీజు గడువును నిర్దేశిస్తూ 5 ఎకరాల భూమిని కేటాయిస్తామని లోకేష్ ప్రకటించారు. లోకేష్ ను కలిసిన వారిలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ అధ్యక్షుడు చంద్రమౌళి ప్రసాద్ (కిన్ను), కోశాధికారి బాలాజీ, కమిటీ ప్రతిని ధులు శ్రీహరి, హరివర్మ ఉన్నారు.

## వార్డుల్లో లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ



**గాజువాక :పెన్ పవర్,ఆగస్టు 29:**జీవీఎంసీ 66 వార్డులో కూటమి ప్రభుత్వం మంచి పరిపాలన అందిస్తూ పేదల మధ్యతరగతి ప్రజల పక్షాన అవినీతి లేని పాలన సుపరిపాలన అందించాలని ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆంధ్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టడం జరిగింది 66 వార్డులో సీతారాం నగర్ అజీమాబాదు ప్రాంతాల్లో ఉన్న డిపోలో ఉన్న ప్రజలకు స్మార్ట్ కార్డులను 66వ వార్డు మాజీ కార్పొరేటర్ 66 వార్డు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ అయినటువంటి మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో ప్రజలకు ఇంటింటికీ వెళ్లి స్మార్ట్ కార్డులు అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ అయినటువంటి స్వర్ణపుడి రాంబాయి

స్వర్ణపుడి సత్యనారాయణ వార్డు మైనార్టీ నాయకులుడు అన్సర్ వల్లి వార్డు ఆర్గనైజింగ్ సెక్రటరీ అయినటువంటి ఇంగుడి జగదీశ్వరరావు సాయిరాం మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గిడుగు రామ మూర్తి జయంతి వేడుకల





**తెలుగు భాష సంస్కర్తల్లో అగ్రగణ్యులు గిడుగు రామమూర్తి పంతులు**

**జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ అనకాపల్లి ఆగస్టు 29 :** తెలుగు భాష సంస్కర్తల్లో గిడుగు రామమూర్తి అగ్రగణ్యులు అని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి పురస్కరించుకొని శుక్రవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుబాష కు గిడుగు రామ్మూర్తి చేసిన సేవలు చిరస్మరనీ యమని తెలిపారు. మాతృబాషను మరువకూ డదన్నారు. తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి, తెలుగు భాష తీయదనాన్ని సామాన్యుడికి చేరువ చేసిన రామ్మూర్తి పంతులు తెలుగుభా షా సంస్కర్తల్లో అగ్రగణ్యులుగా నిలిచారన్నారు. వాడుకభాష ఉద్యమానికి ఆద్యులు, బహు ముఖ ప్రజ్ఞాశాలి గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు

ఈ కార్యక్రమంలో జాయింటు కలెక్టరు ఎం.జా హ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారా యణరావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ్ కుమార్, సూపరిం టెండెంట్ లు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖలో అసాంఘిక కార్యకలాపాలపై దాడులు కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖ దక్షిణం పెన్ పవర్ ఆగస్టు 29 :**నగరంలో రాత్రివేళ అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక చర్యలు ప్రారంభించినట్లు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. సౌత్ జైల్ రోడ్, సెంట్రల్ పార్క్ పరిసరాల్లో బహిరంగంగా వ్యభిచారం, గంజాయి, మద్యం వాడకం జరుగుతున్నట్టు ఫిర్యాదులు రావడంతో, గురువారం అర్ధరాత్రి 12 గంటలకు జీవీఎంసీ అధికారులు, రెవెన్యూ అధికారులు, పోలీసులు సంయుక్తంగా అకస్మిక తనిఖీలు నిర్వహించారు.

ఈ తనిఖీల్లో వ్యభిచారం నిర్వహిస్తున్న ఒక మహిళ, కేజీహెచ్ సమీపంలోని లాడ్జ్‌కి ఒక వ్యక్తితో వెళ్తుండగా పట్టుబడినట్టు కమిషనర్ వెల్లడించారు. నగరంలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిరంతరం నిఘా కొనసాగుతుందని, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఈ తనిఖీల్లో 4వ జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు




## ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ మండల నూతన కార్యవర్గం



**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 29 :-** చింతపల్లి మండల ఏ పి టి ఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఈరోజు గిరిజన భవనంలో ఏపీటీఎఫ్ కార్యకర్తల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఎన్నికల పరిశీలకులుగా జి సత్యనారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వ్యవహరించారు. అధ్యక్షులుగా కాకరి చందర్రావు, ప్రధాన కార్యదర్శిగా కిముడు మహేష్, ఉపాధ్యక్షులు వంజరి రాజేశ్వరి, సులభం సత్యనారాయణ కార్యదర్శులు బేర సత్యవతి, పి అచ్యుత్, పి ప్రసాద్, జి కామేష్, కార్యవర్గ సభ్యులుగా టీ దిబ్బ నాయుడు, కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దేపూర్ శశి కుమార్, జోనల్ కార్యదర్శి గౌడు గంగరాజు, సీనియర్ కార్యకర్తలు కె పుష్పరాజ్ జి రాంబాబు జి కోటేశ్వరరావు పాత్రుడు, పాల్గొన్నారు. ఈ నూతన కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలపై నిర్విరామంగా పోరాడే సంఘం ఏపీటీఎఫ్ అని ఎప్పుడు ఉపాధ్యాయుల మధ్యనే ఉంటూ పరిష్కారానికి కృషి చేస్తాదని, అన్నారు ప్రతి పాఠశాలలో కచ్చితంగా ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని ఉపాధ్యాయులపై %యాజూజా% ల భారం తగ్గించాలని, ఉపాధ్యాయులను బోధ నేతర కార్యక్రమాలకు ఉపయోగించరాదని, పెండింగ్ లో ఉన్న డిఏలు తక్షణమే మంజూరు చేయాలని, ఏకే కృత సర్వీస్ రూల్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు